భిన్న భాషా సాహిత్య ప్రతిభాశాలి
దివాకర్ల వెంకట అవధాని

● ఎమ్మెల్సీ మధుసూదనాచారి

చిక్కడపల్లి: దివాకర్ల వెంకట అవధాని, విమర్శకుడు సాహితీ వ్యాసకర్త అని ఎమ్మెల్సీ మధుసూదనాచారి అన్నారు. ఆదివారం సభ నిర్వాహణలో పరిశోధకుడు విమర్శకుడు దివాకర్ల వేంకటావధాని యాదిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధుసూదనాచారి మాట్లాడుతూ... దివాకర్ల భిన్న భాషా సాహిత్య ప్రతిభాశాలి అని కొనియాడారు. త్యాగరాయ గానసభ అధ్యక్షుడు వీఎస్ కళా జనార్దనమూర్తి అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ప్రముఖులు రమణ వేలమకన్ని, గాయకుడు ఎస్.రామసుబ్రహ్మణ్యం, గానసభ పాలకవర్గ సభ్యుడు బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మధుసూదనాచారి, రమణ, రామసుబ్రహ్మణ్యం

సాహిత్య అవగాహనతోనే
గొప్ప పాటలు రాయగలం

● బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ


బహుజన సాహిత్య అకాడమీ సదస్సులో మాట్లాడుతున్న నల్లా రాధాకృష్ణ

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: సాహిత్యం సమాజంలో మార్పులు తీసుకొస్తుందని.. సాహిత్య అవగాహనతోనే ప్రజల్లో చైతన్యం నింపే గొప్ప పాటలు రాయగలమని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ అన్నారు. ఆదివారం సుందరయ్యవిజ్ఞానకేంద్రంలో జరిగిన రాష్ట్ర సదస్సులో నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా బహుజన సాహిత్యాన్ని విస్తృతం చేయడానికి తమ వంతుగా కృషి చేస్తున్నామని చెప్పారు. డిసెంబర్ 17వ తేదీన దేశ రాజధాని న్యూఢిల్లీలో వెయ్యి మందితో జాతీయ సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సదస్సుకు 8 దేశాల నుంచి ప్రతినిధులు, భారతదేశంలోని 27 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాహిత్య అకాడమీ రాష్ట్ర అధ్యక్షుడు గౌతం, కర్ణాటక రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌పీ వెంకయ్య, ప్రముఖ సినీ గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్, ఏపీ కార్యదర్శి ఫణి కుమార్, సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండలస్వామి సాహిత్యం
వెలుగులోకి తీసుకురావాలి

చిక్కడపల్లి: కవి, రచయిత మండలస్వామి సాహిత్యాన్ని పుస్తక రూపంలో వెలుగులోకి తీసుకురావాలని తెలంగాణ రచయితల సంఘం నాళేశ్వరం శంకరం అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కవి, రచయిత, ఉపాధ్యాయుడు మండలస్వామి సంసర్మణ సభ ఆదివారం చిక్కడపల్లి నగర కేంద్రగ్రంథాలయ సమావేశ మందిరంలో జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... మండలస్వామి సొంతగ్రామంలో విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కవి సమ్మేళనంలో కవులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కవులు గోపరాజు రవి, తంగెళ్లపల్లి కనకాచారి, సుతారపు వెంకటనారాయణ, దైవాదీనం, మిద్దె సురేష్, నకిరేకంటి శ్రీనివాస్, కాసుల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


మండలస్వామి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాళేశ్వరం శంకరం, గోపరాజు రవి

అబ్దుల్‌కలాం ఎక్సలెన్స్ అవార్డు ప్రదానం


అవార్డును అందుకున్న వరాల గౌతమ్‌కుమార్

కాచిగూడ: రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా విధులు నిర్వహిస్తున్న గౌతమ్‌కుమార్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపికయ్యారు. కలాం 93వ జయంతి సందర్భంగా కేంద్ర మాజీమంత్రి సముద్రాల వేణుగోపాలాచారి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఆదివారం నారాయణగూడలోని పద్మశాలి భవన్‌లో ఆయన మాట్లాడుతూ... డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం పేరుతో ఉన్న ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకోవడం జీవితంలో గర్వకారణమన్నారు. ఈ అవార్డుతో మరింత ఉత్సాహం అందించి రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి మరింతగా కృషి చేసేందుకు ప్రేరణ ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా మిస్ సామిత, పలువురు ప్రముఖులు, ఉన్నతాధికారులు, బంధుమిత్రులు, గౌతమ్‌కుమార్‌ను కలిసి అభినందించారు.

రజక ఫిషర్‌మెన్ రాష్ట్ర సొసైటీ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ


వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మెట్టు సాయికుమార్

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: రజక ఫిషర్ మెన్ రాష్ట్ర సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన వాల్‌పోస్టర్‌ను ఆదివారం బాగ్‌లింగంపల్లిలో తెలంగాణ ఫిషర్‌మెన్ ఫెడరేషన్ రాష్ట్ర చైర్మన్ మెట్టు సాయికుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ల అవగాహన యాత్రకు సంబంధించిన పోస్టర్‌ను రూపొందించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా రజక ఫిషర్‌మెన్ రాష్ట్ర సొసైటీల కమిటీ వ్యవస్థాపక చైర్మన్ ఆమనగంటి సైదులు మాట్లాడుతూ... నవంబర్ 25న కామారెడ్డి జిల్లా నుంచి రిజిస్ట్రేషన్ల అవగాహన యాత్రను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు రాజీవ్ చాకలి, ఉపాధ్యక్షులు రాజశేఖర్, కోశాధికారి నేరెళ్ల కుమార్, ప్రధాన కార్యదర్శి ఉప్పాల యాదయ్య, రాష్ట్ర నాయకులు రాగల రమేష్, రామస్వామి, మిట్టపల్లి శ్రీను, సైదులు, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీఐ కమిషనర్లను నియమించాలి


సమావేశంలో జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు

కాచిగూడ: సమాచార హక్కు చట్టం కమిషనర్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నియమించాలని సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్‌ముదిరాజ్ కోరారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం-2005 ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలన్నారు. ఆర్టీఐ కమిషనర్లను నియమించకపోతే వేలాదిమంది కార్యకర్తలతో రాష్ట్ర సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఆర్టీఐ కమిషనర్లు లేక కార్యాలయాల్లో వేలాది దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, సూర స్రవంతి, వెంకటేశం, గుండెల రాయుడు, వెంకటేష్, సినీహీరో కిరణ్, ఫిల్మ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జీవీఆర్, చింతల రాఘవేందర్, గంగా ప్రియారెడ్డి, ఎడ్ల అనిత, గొరవేని సుమన్, వినయ్‌కుమార్, భానుప్రసాద్, లక్ష్మణ్ తదితరులున్నారు.



రోడ్డుపై ఏర్పడ్డ భారీ గుంత

ఈ మరమ్మతులు.!
శాశ్వత పరిష్కారం చూపండి

కవాడిగూడ: ఇందిరా పార్కు చౌరస్తా నుంచి రామకృష్ణ మఠం వేళ్లే దారిలో నిత్యం పైప్‌లైన్‌కు మరమ్మతులు చేస్తుంటారు. మట్టితో కప్పేస్తారు.. మళ్లీ లీకేజీ అవుతుంది. ఆ తర్వాత భారీ గుంత ఏర్పడుతోంది. మళ్లీ మరమ్మతులు చేసి అదే పద్ధతిని కొనసాగిస్తున్నారు. కొన్ని నెలలుగా ఈ తంతూ కొనసాగుతూనే ఉంది. రాత్రి వేళల్లో ఆ గుంత కనిపించకపోవడంతో వాహనదారులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. సాయివాణి ఆసుపత్రి సమీపంలో నిత్యం భారీ గుంత ఏర్పడుతోంది. దీనికి తాత్కాలిక మరమ్మతులు కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

ప్రభుత్వ కాంట్రాక్ పనుల్లో 93శాతం రిజర్వేషన్ పాటించాలి

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న మెట్రో, ఇరిగేషన్ ప్రాజెక్టులు, మద్యం టెండర్లు, జాతీయ రహదారులకు జరిగే నిర్మాణ పనుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అగ్రకుల పేదలైన బహుజనులకు జనాభా దామాషా ప్రకారం 93శాతం రిజర్వేషన్ పద్ధతి పాటించాలని బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర మంత్రి వర్గం ప్రకటించిన వివిధ నిర్మాణ పనుల్లో రిజర్వేషన్ పాటించి బహుజన వర్గాల అభివృద్ధికి పాటుపడాలన్నారు. నిర్మాణ పనులకు కావాల్సిన పెట్టుబడి ప్రభుత్వ బ్యాంకులు ఇచ్చే విధంగా ప్రభుత్వ గ్యారంటీతో కూడిన రుణాలు ఇవ్వాలని కోరారు.

శాస్త్రీయ కళలను కాపాడుకోవాలి

గన్‌ఫౌండ్రీ: శాస్త్రీయ కళలను కాపాడుకోవాలని పలువురు వక్తలు అన్నారు. ఆదివారం రవీంద్రభారతిలో భారత ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో డాక్టర్ వెంపటి చిన్న సత్యం నృత్య సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వెంపటి చిన్నసత్యం కూతురు కామేశ్వరీ మాట్లాడుతూ.. ప్రాచీన సాంప్రదాయ కళలను నేటి వారసత్వానికి అందించాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు. అనంతరం కూచిపూడి డ్యాన్స్ అకాడమీ వ్యవస్థాపకురాలు డాక్టర్ విమల నీలం, శిష్యబృందాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నృత్య గురువు పసుమర్తి వెంకటేశ్వర శర్మ, సినీనటులు జేఎల్ శ్రీనివాస్, స్వాతీ మీనన్, సంస్థ వ్యవస్థాపకురాలు లయన్ లలితా రావు తదితరులు పాల్గొన్నారు.

నేడు సెట్విన్ కార్యక్రమాలపై మంత్రి పొన్నం సమీక్ష

యాకుత్‌పురా: ప్రభుత్వరంగా సెట్విన్ శిక్షణ సంస్థ కార్యక్రమాలపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం సంస్థ చైర్మన్ గిరిధర్‌రెడ్డితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించనున్నారని సెట్విన్ ఎండీ కే.వేణుగోపాల్‌రావు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. పురానీహవేలిలోని సంస్థ ప్రధాన కార్యాలయంలో ఉదయం 11.30లకు నిర్వహించే ఈ సమావేశంలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగాల కల్పనకు అందిస్తున్న కోర్సులు, ఇతర అంశాలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు.

ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం కలిగి ఉండాలి

గన్‌ఫౌండ్రీ: ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం కలిగి ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి.చెన్నారెడ్డి అన్నారు. ఆదివారం రవీంద్రభారతిలో మెగాసిటీ నవ కళావేదిక, మదర్ ఫౌండేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో ఏపీజే అబ్దుల్ కలాం, మోక్షగుండం విశ్వేశ్వరయ్య అవార్డులను ప్రదానం చేశారు. అంతకు ముందు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి ఎస్.వేణుగోపాలచారి, సరస్వతి ఉపాసకులు దైవాజ్ఞశర్మ, న్యాయవాది డీఎల్.పాండు, సంస్థ వ్యవస్థాపకులు మల్లికార్జున్‌రావ్, రాఘవ పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక భావనను పెంపొందించుకోవాలి

గన్‌ఫౌండ్రీ: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావనను పెంపొందించుకోవాలని పుష్పగిరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ అభినవోద్దండ విద్యాశంకర భారతిస్వామి అన్నారు. రవీంద్రభారతిలో సత్కళాభారతి సాంస్కృతిక సంస్థ 28వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భగవద్గీత పఠనం ఎంతో ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా భగవద్గీతను చదవాలని సూచించారు. అనంతరం వంద మంది వేద పండితులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారులు డాక్టర్ కేవీ.రమణాచారి, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కె.దామోదర్‌గుప్తా, వ్యాపారవేత్తలు ఎస్.రాజమౌళి, పి.వెంకటేశ్వర్లు, సత్కళాభారతి వ్యవస్థాపకులు సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రభుత్వానిది కక్ష సాధింపు ధోరణి

● అడ్డుకున్న బీఆర్ఎస్ శ్రేణులు


బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహను అరెస్టు చేస్తున్న పోలీసులు

ముషీరాబాద్: రాయదుర్గం ఓరియెన్ విల్లాస్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇంట్లో తనిఖీలు చేసేందుకు పోలీసులు బలవంతంగా ఇంట్లోకి వెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులను అడ్డుకున్న ముషీరాబాద్ బీఆర్ఎస్ నాయకులను బలవంతంగా అరెస్టు చేసి వివిధ పోలీస్‌స్టేషన్లకు తరలించారు. ఆదివారం ముషీరాబాద్‌కు చెందిన బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ ఆధ్వర్యంలో కేటీఆర్ ఇంటి వద్దకు వెళ్లి పోలీసులు ఆయన ఇంట్లోకి వెళ్లకుండా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ముఠా జైసింహ మాట్లాడుతూ.. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతున్నందుకే కేటీఆర్‌పై కక్షసాధింపు ధోరణికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. అనుమతులు లేకుండా ఇంట్లో సోదాలు చేసేందుకు వచ్చారని ఆరోపించారు. పోలీసుల అరెస్టు చేసిన వారిలో ముషీరాబాద్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నేతలు దీన్‌దయాల్‌రెడ్డి, గాంధీనగర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రాకేష్‌కుమార్, పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్, షకీల్ అహ్మద్, సుధాకర్ తదితరులను అరెస్టు చేశారు.

బాణాసంచా నియంత్రణ చేయాలి


ఎస్‌పీహెచ్. రంగయ్య

కాచిగూడ: దీపావళి పర్వదినం సందర్భంగా వాయు, ధ్వని కాలుష్యాన్ని పెంచే టపాసులు, క్రాకర్స్ కాల్చడం ఆపేలా ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్‌పీహెచ్. రంగయ్య విజ్ఞప్తి చేశారు. ఆదివారం నారాయణగూడలోని కౌన్సిల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. పండుగల పేరుతో కాలుష్యాన్ని పెంచే కార్యక్రమాలు చేయడం సరికాదన్నారు. ఇతర రాష్ట్రాల మాదిరిగా దీపావళి నాడు రాత్రి 8 గంటల నుంచి 10 గంటల వరకు మాత్రమే క్రాకర్స్‌కు అవకాశం కల్పించాలన్నారు. ప్రజలు దీపాలకు అధిక ప్రాముఖ్యత ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



చిక్కడపల్లి: సదర్ ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని కాంగ్రెస్ సీనియర్ నేత గుర్రం శంకర్ అన్నారు. ఆదివారం ధర్నాచౌక్‌లో మాజీ ఎంపీ అంజన్‌కుమార్, రాజ్యసభ ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్‌ల ఆధ్వర్యంలో జరిగిన సదర్ సమ్మేళనానికి గాంధీనగర్ నుంచి గుర్రం శంకర్, చంద్రకళల ఆధ్వర్యంలో దున్నపోతుతో ర్యాలీగా తరలివెళ్లి, ముందుగా వివేక్‌నగర్ ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు అభిషేక్‌కెనడీ, నేతలు శీలం సత్యనారాయణ, మారిశెట్టి నర్సింగరావు, గుండు జగదీశ్‌బాబు, నర్సింగరావుముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో ప్రోత్సహించాలి

గన్‌ఫౌండ్రీ: ఇంటర్ జిల్లా రూలర్ స్కేటింగ్ చాంపియన్‌షిప్ పోటీలను ఆదివారం ఎల్బీస్టేడియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ అడిషనల్ సెక్రెటరీ నూర్ మహ్మద్ మాట్లాడుతూ.. యువతను క్రీడల్లో ప్రోత్సహించాలని సూచించారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు డిసెంబర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. అనంతరం వివిధ విభాగాల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులును ప్రదానం చేశారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

కాచిగూడ: అసెంబ్లీ ఎన్నికలకు ముందు సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ ఉద్యకారులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడతూ తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలుపై స్పష్టమైన ప్రకటన చేయాలని, ఉద్యమ కళాకారులకు సాంస్కృతిక సారథిలో 1000 ఉద్యోగాలు కల్పించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లలో 10 శాతం ఉద్యమకారులకు, ఉద్యమకళాకారులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. అమరవీరుల కుటుంబాలను ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకోవాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, ఉద్యమ కళాకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఉద్యమకారులను తెలంగాణ రాష్ట్ర సాధకులుగా గుర్తించి గౌరవించాలని ముఖ్యమంత్రికి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతిరెడ్డి, బల్దేవ్‌రెడ్డి, కొంతం వీరస్వామి, పాకాల రాంచందర్, జానకిరెడ్డి, ఇంద్రకుమార్, మేడి అనిల్‌కుమార్, తాడూరి గగన్ కుమార్ వెంగళ భాస్కర్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ చీమ శ్రీనివాస్

సాయినాథ స్తవన మంజరీ పారాయణం


పారాయణంలో పాల్గొన్న భక్తులు

నల్లకుంట: బాగ్ అంబర్‌పేటలోని శ్రీ షిరిడీ సాయిబాబా మందిరంలో ఆదివారం మహా మహిమాన్విత నిత్య పారాయణ వచన గ్రంథము 'శ్రీ సాయినాథ స్తవన మంజరీ' పారాయణం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయంలో పారాయణ బృందం , భక్తులు సామూహికంగా పారాయణంలో పాల్గొన్నారు.

రైతు కమిషన్ చైర్మన్‌కు ఘన సన్మానం


కోదండరెడ్డిని సన్మానిస్తున్న అభిషేక్‌రెడ్డి, కేశవ్, కన్నా డేనియల్

ముషీరాబాద్: తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్‌గా బాధితులు స్వీకరించిన మాజీ ఎమ్మెల్సీ ఎం.కోదండరెడ్డిని సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. బీఆర్‌కే భవన్‌కు చేరుకున్న బి.అభిషేక్‌రెడ్డి, జీవన్, కేశవ్, కన్నా డేనియల్,ఐ రామకృష్ణముదిరాజ్ తదితర నాయకులు కోదండరెడ్డిని కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధే ధ్యేయంగా కమీషన్ చైర్మన్‌గా తాను బాధ్యతలు నిర్వహిస్తామనని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం

లిబర్టీ: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం కులగణనకు శ్రీకారం చుట్టడం అభినందనీయమని బీసీ దళ్ జాతీయ అధ్యక్షులు దుండ్రకుమారస్వామి అన్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మాటలు నిలబెట్టుకోవడం హర్షించదగ్గ పరిణామమన్నారు. దళ్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు స్వయంగా ఏఐసీసీ అధినేత రాహుల్ గాంధీ తాము అధికారంలోకి వస్తే కులగణన చేస్తామని ప్రకటించి ఏడు నెలల క్రితమే నిర్ణయించి ఆచరణలో నవంబర్ 4 నుంచి చేపడతానని రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో ఇంటింటికి తిరిగి కులగణన చేయడానికి ఏకంగా 80 వేలమంది ఎన్యుమరేటర్లకు నియమించడం గొప్ప విషయమన్నారు. ఒక్కొక్కరు 150 ఇళ్లల్లో కులగణన చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన పేర్కొన్నారు. నవంబర్ 4న ప్రారంభమై 19వ తేదీన ముగిస్తుందని అంటే కేవలం 15 రోజుల్లో కులగణన జరుగుతుందన్నారు. బలహీన వర్గాలు కులగణనకు సహకరించి పూర్తిస్థాయిలో వివరాలు వెల్లడించాలని ఆయన విన్నవించారు.

వాచ్‌మెన్ కుటుంబానికి చేయూత


ఆర్థికసాయం అందజేస్తున్న లాండ్రి వర్కర్స్ యూనియన్ సభ్యులు

చిక్కడపల్లి: గాంధీనగర్‌లోని సుమంగళి అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న కొండయ్య భార్య అంజమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్ యూనియన్, లాండ్రి వర్కర్స్ యూనియన్‌ల ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం చేయూతనందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలన్నారు. నేతలు నరేష్, సత్యనారాయణ, బద్రయ్య, సోమేష్, శ్రీనివాస్, లెనిన్, వెంకన్న, యాకయ్య, రవికుమార్ పాల్గొన్నారు.

మన సంస్కృతి, కళలను భావితరాలకు అందించాలి

శ్రీనగర్‌కాలనీ: మన కళలు ప్రాచీనమైనవని మన సంస్కృతి, కళలను భావితరాలకు అందించాలని తెలంగాణా బాషా, సాంస్కృతికశాఖ డైరెక్టర్ డాక్టర్ మామిడి హరికృష్ణ అన్నారు. ఆదివారం అమీర్‌పేట కమ్మ సంఘంలో భారత రంగస్థలి అకాడమీ ఆఫ్ ఫైన్ అండ్ ఆర్ట్స్ తెలంగాణా భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నాట్యమార్గంలో పేరిట 30రోజుల సైద్ధాంతిక కూచిపూడి నాట్య శిక్షణా శిబిరాన్ని మామిడి హరికృష్ణ ప్రారంభించారు. నేటి యువతకు మన కూచిపూడి నృత్య కళలోని విశేషాలను విపులంగా వివరిస్తూ ఈ శిక్షణా శిబిరం ఉంటుందని, ఔత్సాహికులు ఈ శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ నాట్య గురువులు కోకా విజయలక్ష్మి, జి.రవి, మధుమతి కులకర్ణి తెలిపారు.